తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 05 జూన్ 2025
పేజీలు : 8



## ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను
# చిత్తశుద్ధితో అమలు చేస్తాం

### అభివృద్ధి ఫలాలను అర్హత ఉన్న అందరికీ అందిస్తాం - మంత్రి పొంగులేటి

- గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
- 9 కోట్ల 63 లక్షల రూపాయలతో చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు..
- కూసుమంచిలో జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన..
- కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, జూన్ 4 (జనంసాక్షి) :** గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట – అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు. చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ళ చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడెం వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు మిగతా 2లో



వార్తా 2లో

## నిరుపేదలకు సొంత ఇంటి కల
# నెరవేర్చడం నా బాధ్యత

## డిండి ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో
# ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల.!
### చివరి తేదీ జూన్ 21



**దేవరకొండ, జూన్ 04(జనంసాక్షి)** ప్రభుత్వ ఐటిఐ దిండి గుండ్లపల్లి 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐటీఐ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని దరఖాస్తులు జూన్ 21, 2025 వరకు ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చు అని కళాశాల ప్రిన్సిపల్ వీరపల్లి రాధాకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తెలంగాణ ఐటిఐ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం డిండి ఏటీసీలో కోప డ్రాక్స్ మెన్ సివిల్స్, ఎలక్ట్రిషన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ ఇంగ్లీష్, వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులు అనగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్ సిఎంసి, మెసినింగ్ టెక్నిసియన్, మరియు మెకానిక్,ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన వారు అడ్మిషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్సి మేమో, 4 నుండి 10 తరగతి వరకు బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈ-మెయిల్ ఐ.డి., ఫోన్ నెంబర్, మరియు ఫోటోతో ఇంటర్నెట్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధా కృష్ణ తెలియజేసినారు. ముఖ్య గమనిక: ఆన్ లైన్ అప్లై చేసే ముందు ఎస్ఎస్సి మేమో (పేరు మరియు పుట్టిన తేది) ప్రకారం ఆధార్ కార్డ్ ఉండాలి మరియు ఆన్ లైన్ అప్లికేషన్ చేయడానికి 100/- రూపాయలు ఆన్ లైన్ ద్వారా చెల్లిల్పి ఉంటుందని తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కరించాటానికే
# రెవిన్యూ సదస్సులు
### రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు

వార్తా 2లో



# మేము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం
### వెంగళరావు సాగర్ ప్రాజెక్టు అలుగు పునర్నిర్మాణ శంకుస్థాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



**చంద్రుగొండ ,జూన్ 4 (జనంసాక్షి):** మేము ఎన్నికల హామీలు ఇచ్చినవి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉన్నాం. బుధవారం సందర్భంగా సీతయ్య గూడెం వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ అలుగు పున నిర్మాణ కార్యక్రమాలకు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు అలుగు పునర్నిర్మాణానికి నిధులు మంజూరైన చేయాలని కోరిన విధంగా గెలిచిన వెంటనే అసెంబ్లీలో వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పై సమస్యను తెలియజేసి న వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి నిధులు మంజూరు అయ్యేలా చేశానని తెలిపారు. సుమారు 33 కోట్ల రూపాయలతో పనులను రేపటి నుంచి ప్రారంభ మవుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతుల ఆకాంక్షల మేరకే పని చేస్తుందని తెలిపారు. మిగతా 2లో

# ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తాం

చేశామని అన్నారు.చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల బ్యాంకు వాయిదాలు చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. పాత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపయోగ పడే కలప ఉంటే పక్కకు పెట్టి ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, సిడిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బాధ్యులు భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆఫీజ్ ఉద్దీన్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాదాసు ఉపేందర్, కొమురవెల్లి ఆలింగా గోవిందరెడ్డి, మారోజు భీష్మా చారి, భయ్యా వినయ్, కంచర్ల జీవన్ రెడ్డి, గడ్డం గంగయ్య, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మేము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

రైతే దేశానికి వెన్నుముక అన్న నానుడిని నిజం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు.



**భూభారతితో రైతులకు కష్టాలు తొలగినట్టే: ఎమ్మెల్యే జారే**

భూభారతి చట్టంతో రైతులకు కష్టాలు తలిగినట్టేనని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సీతయ్య గూడెం పంచాయతీలో భూభారతి చట్టంపై జరుగుతున్న అవగాహన సదస్సులో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. ఏళ్ల నాటి సమస్యల పరిష్కారానికే భూభారతి అని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ధరణి చట్టం వలన రైతులకు వనగోరింది ఏమీ లేదని విమర్శించారు. భూ యజమానుల హక్కుల రక్షణ ప్రయోజనాలను ఎమ్మెల్యే జారే వివరించారు. సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి ఈ ఈ కోటగిరి సురేష్ డిఇ కృష్ణ శంకర్ ఏఈ నరసింహారావు తహసీల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ సిఐ ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి భోజ్యానాయక్ నల్లమోతు వెంకటరమణ తుమ్మలపల్లి సురేష్ అశ్వరావుపేట నియోజకవర్గ సేవాలాల్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్ మండల యువజన అధ్యక్షులు చెన్నంశెట్టి మహేష్ సారేపల్లి శేఖర్ చాపలమడుగు లక్ష్మణ్ బుంగ శ్రీను సంక శంకర్ బడుగు కృష్ణవేణి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్పీ బాలు జయంతి వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ సమ్మర్ క్యాంప్ నందు బాల్ భవన్, జ్ఞాన సరస్వతి కళా వేదిక బుర్రి వెంకటేశ్వర్లు జూనియర్ ఘంటసాల సంయుక్త ఆధ్వర్యంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాల్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు హామీద్ ఖాన్ మాట్లాడుతూ ఎస్పీ బాలు పలు భాషల్లో పాటలు పాడారని,కొందరు యువ నటులకు ఆయన పాట స్వరంతో గుర్తింపు వచ్చిన సందర్భాలు ఉన్నాయని అన్నారు.ఎన్నో అవార్డులు, ప్రశంసలు అందుకున్న మహనీయుడని కొనియాడారు. తెలుగు భాషకు తెలుగు పాటకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వారి గానంతో వచ్చిందని అదొక స్వర్ణ యుగమని అన్నారు.అనంతరంబాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో కళాకారుల, కళల విలువ ఎనలేనిదని అన్నారు.ఎస్పీ బాలు నటనలో కూడా తాను తీసి పోకుండా తనదైన శైలిలో పలు పాత్రలు పోషించారని గుర్తు చేశారు.ఆయన గురించి చెప్పాలంటే మాటలు సరిపోవని,ఆయనను ఆదర్శంగా తీసుకుని పాడాలని ఆసక్తి కలిగిన వారు బాల భవన్ ను సంప్రదిస్తే శిక్షణ అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బుర్రీ క్రాంతి కుమార్,మౌనిక, బాల భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమ, సత్యనారాయణ సింగ్, అనిల్, సాయి, వీరు, పద్మ, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యలు పరిష్కరించాటానికే
# రెవిన్యూ సదస్సులు

**రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**

**హుజూర్ నగర్, జూన్ 4 (జనంసాక్షి):** భూ సమస్యలను పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. బుధవారం మేళ్లచెర్వు మండలం రేవూరు, హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొనిరాగా ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా , రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపారు. ఆ ధరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. రేవూరు, మేళచెర్వు గ్రామంలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందిపడకుండా సన్నబియ్యం పంపిణి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి మేళ్లచెరువులోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లుని, అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో శ్రీనివాసులు, తహసీల్దార్ లు రాజేందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, ఆర్ ఐ లు సుశీల, మోషీన్ బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడం నా బాధ్యత

○ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిర్మాణ పత్రాల పంపిణీ ○ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ జూన్ 4(జనం సాక్షి) నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇందిరమ్మ కట్టించి సొంత ఇంటి కల నెరవేర్చడం తన బాధ్యత అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దామెర గ్రామ పంచాయతీ పరిధి శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండలం, సంస్థాన్ నారాయణపురం మండలాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిర్మాణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చిందన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పదివేల ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కట్టించడమే తన లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు, సిమెంట్ యాజమాన్యంతో మాట్లడి తక్కువ ధరకు సిమెంటు, స్టీల్ అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొదటి ప్రాధాన్యత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉండి, ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు త్వరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు కు ప్రభుత్వం ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచి రోజులు ఉన్నాయని, ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మాజీ ఎంపీపీలు గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వాంకుడోతు బుజ్జి, మాజీ జడ్పిటిసిలు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి వీరమళ్ళ భానుమతి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని అన్నారు.మొత్తం 38 మంది లబ్ధిదారులకు రూ.15.95 లక్షలు విలువ చేసే చెక్ లను అందజేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు సూర్యాపేట నియోజకవర్గంలో మొత్తం 87 మంది లబ్ధిదారులకు 3495000 రూపాయలు విలువ చేసే చెక్కులు అందించామన్నారు.వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ,దివ్య, మందాడి శేఖర్,నాగుల వాసు,మద్దిబోయిన శ్రీనివాస్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, సిరివెళ్ల శబరినాథ్,అనంతుల యాదగిరి, మాద నవీన్, పందిరి మల్లేష్,గండూరి రమేష్, గద్దల శిరీష శేఖర్,అంతటి పాపయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
100 రోజుల ప్రణాళికలో భాగంగా 3వ రోజు బుధవారం సూర్యాపేట పట్టణంలోని 3 వ వార్డు బీబీగూడెంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని అన్నారు.గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి, హానికరమైన చెత్తను వేరుచేసి ఇవ్వాలన్నారు.వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలని సూచించారు.వార్డులో మున్సిపాలిటీ సరఫరా చేయు నీటిని పరీక్షించారు.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూపుగా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించారు.చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు చేయుటకు ప్రతిపాదనలు తీసుకోవడం జరిగింది.వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడంతో పాటు రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని శిథిలావస్థలో కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల వారికీ నోటీసులు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య , యాదగిరి, టీఎంసీ శ్వేత, వార్డ్ అధికారి ఎడ్ల వినోద్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్,వసీం తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలి

**వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలని అధికారులకు ఆదేశం ఇచ్చిన డీఈఓ**

**డిఈఓ కు కృతజ్ఞతలు తెలిపిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు**

**డీఈఓ కు వినతి పత్రం సమర్పించిన టీయూడబ్ల్యూజే (ఐజేయు)**

**జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి**

దేవరకొండ,జూన్ 04(జనం సాక్షి)
నల్గొండ జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల ప్రింట్ % డ% ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారి పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జర్నలిస్టు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం డీఈవో బిక్షపతికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన డిఈఓ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇప్పించేందుకు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలయ్యేందుకు కృషి చేస్తానని డిఇఓ హామీ ఇచ్చారు. ఏదైనా పాఠశాల యజమాన్యం రాయితీ కల్పించకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలని అధికారులను వెంటనే ఆదేశించారు. డీఈఓ కు వినతి పత్రం సమర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరి, జిల్లా నాయకులు పులిమామిడి మహేంద్ర రెడ్డి, టౌన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, జర్నలిస్టులు గంగాధర్ వెంకటేశ్వర్లు, సోమ చంద్రశేఖర్, జిల్లా యాదయ్య, అంజయ్య, అశోక్, తెలుగ మల్ల దశరథ, రాంప్రసాద్, ఊర రమేష్ తదితరులు ఉన్నారు.



# బక్రీద్ కోసం ఏర్పాట్లు పూర్తి

**దేవరకొండ జూన్ 04(జనం సాక్షి)**
ఈ నెల 7న శనివారం రోజు జరగబోయే బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవరకొండ ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ పేర్కొన్నారు. దేవరకొండ పట్టణంలోని ఈద్గాహ్ వద్ద జరగబోయే ఈద్రు ఉల్యే జూహా నమాజ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9 గంటలకు నమాజ్ ఉంటుందన్నారు. త్రాగునీరు, వజూ నీరు కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయని, వృద్ధులు వికలాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈద్గాహ్ వద్ద పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో తమతమ వాహనాలను పార్క్ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బందోబస్తులో ఉన్న పోలీస్ వారికి పూర్తి స్థాయిలో సహకరించాలని తెలిపారు, నమాజ్ కు వచ్చే వారు తమ వెంట జానిమాజ్ తీసుకోరావాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది.లి అదేవిధంగా ఈద్గాహ్ వద్ద నమాజ్ అందనివారికి 9 : 30 గంటలకు నగరంలోని జామియా మస్జిద్ లో ఏర్పాట్లు చేశామన్నారు..ఒకవేళ పండుగ రోజు వర్షం కురిస్తే నగరంలోని ప్రధాన మస్జీదులైన మక్కా మస్జీద్, జామియా మస్జీద్, అఖ్సా మస్జీద్, ఖుతుబ్ షాహీ మస్జీద్ లలో 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇలియాస్ పటేల్, యమ్ ఏ అబ్దుల్ ఖదీర్, సయ్యద్ దస్తగిర్, మహ్మద్ షబ్బీర్, ఎస్ కె బురానొద్దీన్, మహ్మద్ ముజీబ్, ఖాజా మైనొద్దీన్, మహ్మద్ జాఫర్, మహ్మద్ షకీల్, సయ్యద్ అజీజ్, యండి సలీమ్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ షఫీఉల్లా, యండి ఖాజా, ఎస్ కె ఇల్యాస్ బాబా, హమీద్, ఎస్ కె మంజూర్, అజ్మత్, ఇస్మాయిల్, బారి, షేహబాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని సమస్యలకు పరిష్కారం పొందాలి

**నేరేడుచర్ల,జూన్ 04 (జనంసాక్షి)**
మండలంలోని ఎల్లారం గ్రామంలో భూ భారతీ రెవెన్యూ సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురిగ సైదులు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఉన్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను వినియోగించుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని, భూ సమస్యలు పరిష్కారం కొరకే ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని,ఈ సదస్సులో భాగంగా 15 మంది రైతుల దరఖాస్తులు స్వీకరించామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు మౌనిక, మండల గిర్దావర్ సిహెచ్. నరసయ్య, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# పెండ్లిపాకల రిజర్వాయర్కు నిధులు కేటాయించండి

**ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోండి**

**నేనావత్ బాలు నాయక్, దేవరకొండ శాసనసభ్యులు**

దేవరకొండ **జూన్ 4 (జనం సాక్షి ):**
దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నల్గొండ జిల్లా దేవరకొండ, పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వారితో పాటు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**చౌటుప్పల్ , జూన్ 4 (జనం సాక్షి ):**
చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్‌గేట్ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులు అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 3:45 గంటల ప్రాంతంలో అశోక్ లేలాండ్ వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేశారు. జనగాం జిల్లాలోని నవాబ్ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి,పత్రాలు లేకుండా ఐదు ఎద్దులను అక్రమంగా తుక్కుగూడ హైదరాబాద్ వైపు తరలిస్తుండగా పట్టుకున్నారు.ఈ మేరకు హైదరాబాద్ కు చెందిన ఎండీ . ఉమర్( 34 ),జేజే నగర్, సూర్యాపేట.ఎండీ.ముజాయిద్, (45)ల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జన హృదయాలను గెలిచిన నేత మదన్‌లాల్

## కారేపల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ సంస్మరణ సభ

**కారేపల్లి, జూన్04(జనంసాక్షి) :** ప్రజాప్రతినిధిగా రాజకీయ నేతగా వైరా మాజీఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ జన హృదయాలను గెలిచారని వివిధ పార్టీలనాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సంస్మరణ సభ బుధవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ అధ్యక్షతన జరిగింది. ఈసభలో నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం పని చేసిన నాయకుడని కొనియాడారు. పట్టుదలతో అభివృద్ధికి పరితపించేవారని, ఎంత పెద్ద స్థాయి ప్రజాప్రతినిధి, అధికారి వద్దకైనా చొచ్చుకొని పోయి పని చేయించే తత్వం మదన్‌లాల్ దన్నారు. ఆయన మృతి తీరలోటన్నారు. సింగరేణి మండలంలో పోడులోకి పేదలను రానీయకుండా ఫారెస్టు నిర్బంధాలు విధిస్తే వామపక్షాలతో పాటు పేదల పక్షాన నిలిచి పోడు జటిలం కాకుండా చూశారన్నారు. అంతకు ముందు దివంగత మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి




నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్ మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, రైతు బంధు మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, న్యూడెమొక్రసీ కార్యదర్శి వై.ప్రకాష్, మాస్ లైన్ నాయకులు గుగులోత్ తేజా, మాజీ ఎంపీటీసీలు జడల వసంత, పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచులు ఇస్లావత్ బన్సీలాల్, బానోత్ కుమార్, భూక్య రమణ, గుగులోత్ సక్రూ నాయక్, ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, భూక్య చందు నాయక్, బీఆర్ఎస్ నాయకులు షేక్ గౌసుద్దీన్, గంగరబోయిన సత్యం, అంబేద్కర్ సంఘం నాయకుడు అదెర్ల రాములు, బానోత్ రాములు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి

**కారేపల్లి, జూన్04(జనంసాక్షి) :** కారేపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలని పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుధవారం పంపిణీ చేశారు. భజ్యాతండా, పాటిమీదిగుంపులో జరిగిన కార్యక్రమాలలో లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఇది మొదటి విడుత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా మాత్రమేనని, ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో హటకర్ రాంబాబు, అజ్మీర హేమ్లానాయక్, అజ్మీర నారాయణ, వాంకుడోత్ హనుమంతరావు, బానోత్ బాబు, సురేష్, కిషోర్, గుగులోత్ బాలకృష్ణ, తాటి నాగేశ్వరరావు, ఎస్‌కె.జాన్, బానోత్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు



**రామన్నపేట, జూన్ 4 (జనంసాక్షి):** సెంట్రింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 16న రామన్నపేటలో జరిగే సదస్సుకు సెంట్రింగ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీఐటీయు మండల కార్యాలయంలో జరిగిన మండల సెంట్రింగ్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముడి సరుకుల ధరలు పెరగడంతో లక్షల రూపాయలు వెచ్చించి మెటీరియల్ కొనుగోలు చేసి సకాలంలో పని దొరకక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని. ఇంకా అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, సెంట్రింగ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గాదె బిక్షం, బుద్దా ప్రసాద్, బుద్దా శ్రీకాంత్, ఉపేందర్, బెల్లం స్వామి, నర్సింహా, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.




# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**కొండమల్లేపల్లి, జూన్ 4 (జనంసాక్షి):** భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే భూభారతి చట్టం పకడ్బందీగా అమలు చేస్తున్నామని తహసిల్దార్ నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించి ప్రజలు రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో తహసిల్దార్ నరేందర్ ఆధ్వర్యంలో, ఫకీర్ పురం గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం భూ భారతి సదస్సులు నిర్వహించారు. చింతకుంట గ్రామంలో విస్తరణ దిద్దుబాటు 06, పిఓబి 04, భూమి స్వభావం మార్పు 02, పేరు మార్పు 01, డమ్మీ ఖాతా 01 మొత్తం 14 దరఖాస్తులు. పకీర్ పురం గ్రామంలో సాదా బైనామా 02, కులం కరెక్షన్ 01, మిస్సింగ్ సర్వే నంబర్ 02 మొత్తం 05 దరఖాస్తులు రెండు గ్రామాలలో కలిపి 19 భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తామని తహసిల్దార్ తెలిపారు. గురువారం ఏపూర్, గుమ్మడవల్లి రెవిన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు ఉంటాయని ప్రజలు, రైతులు భూ సమస్యలు ఉంటే రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్ఏలు రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వ్యవసాయ శాఖ ఏ డి ఏ గా ఎల్.రమేష్ బాబు

## కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం



తుంగతుర్తి జూన్ 4 (జనం సాక్షి) తుంగతుర్తి వ్యవసాయ శాఖ ఏడీఏగా ఎల్.రమేష్ బాబు పదవి బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈయన గద్వాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తూ ఇక్కడ ఇంఛార్జ్ ఏడీఏగా బాలకృష్ణ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు ప్రభుత్వం గుర్తింపు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలని,అన్నారు, నకిలీ విత్తనాలతో భూసారం దెబ్బతింటుందన్నారు. అనంతరం ఏడీఏ రమేష్ బాబును కార్యాలయ సిబ్బంది, ఎరువుల డీలర్లు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏవోలు, ఏఈవోలు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మునిపంపుల గ్రామాభివృద్ధిలో యాదమ్మ పాత్ర మరువలేనిది

## సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**రామన్నపేట, జూన్ 4 (జనంసాక్షి):** మునిపంపుల గ్రామ అభివృద్ధిలో మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ కృషి మరువరానిదని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గ్రామ సిపిఎం నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గోకారం యాదమ్మ 9వ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపం వద్ద పార్టీ గ్రామ నాయకులతో కలసి జోహార్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో చురుకుగా పాల్గొని మహిళలను చైతన్యం చేయడంలో యాదమ్మ పాత్ర కీలకం, లక్ష్మాపురం నుండి మునిపంపులకు ఏటీ కాల్వ కోసం పోరాడి ఫలితం సాధించడం జరిగిందన్నారు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని, యాదమ్మ మరణం సిపిఎం ప్రజా పోరాటలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు గోకారం రవి, ప్రభాకర్,సిపిఎం గ్రామ శాఖ నాయకులు తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్రశేఖర్, గునుగుంట్ల సత్తయ్య, ఎండీ మైనొద్దీన్, భూడిద బిక్షం, జంపాల ఉమాపతి, గంటెపాక శివ కుమార్, బత్తిని సందీప్,కూనూరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులను

# సరెండర్ చేయాలి

**తహసిల్దార్ నాగార్జున రెడ్డి**



**హుజూర్ నగర్, జూన్ 4 (జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులు తమ రేషన్ కార్డులను సరెండర్ చేయాలని హుజూర్ నగర్ తహసీల్దార్ నాగార్జున రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని అన్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు స్వచ్ఛందంగా తమ తమ రేషన్ కార్డులను వదులు కోవాలన్నారు. భార్యాభర్తలలో ఏ ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగస్తులైనా, వారు రేషన్ కార్డును కలిగి ఉండకూడదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ రేషన్ కార్డును సరెండర్ చేయకుండా, సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మరణించి మరొకరికి చూపునిచ్చిన హెడ్ కానిస్టేబుల్ సైదులు..



**కనగల్లు, జూన్ 4 (జనం సాక్షి)** కనగల్లు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బొల్లెపల్లి సైదులు డ్యూటీలో ఉండగానే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఐ డొనేషన్ కోసం సైదులు కుటుంబ సభ్యులను ఎస్ఐ విష్ణుమూర్తి ఒప్పించి ఇద్దరు కార్నియా బాధితులకు చూపు వచ్చే విధంగా చేశాడు. నేత్రదానానికి ఒప్పుకున్న కుటుంబ సభ్యులను నల్లగొండ లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం 127 వ, ఐ దానంగా254వ, కార్నియా కంటి పొరల సేకరణలు సైదులు పేరును నమోదు చేశారు.

# నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్, జూన్ 04 (జనంసాక్షి)** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు రూ. 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం రూ. 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు రూ. 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అతిథి మహిళ ఉపాధ్యాయుల పోస్టుల దరఖాస్తుల కు ఆహ్వానం

### బి లింగయ్య... మండల విద్యాశాఖ అధికారి

**తుంగతుర్తి జూన్ 4 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బోధన చేయడానికి అతిథి అధ్యాపక మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు. ఎంపీసీ బైపిసి విభాగాల్లో తెలుగు ఆంగ్లము గణితము ఫిజిక్స్ కెమిస్ట్రీ బాటనీ జువాలజీ బోధించడానికి ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 7వ తేదీ లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలను జతపరిచి దరఖాస్తులను తుంగతుర్తి లోనే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారిని కి ఈ నెల 7వ తేదీలకు సమర్పించాలని కోరారు.



## యస్.బి.ఐ.టిలో

# కృత్రిమ మేధస్సుపై

## అవగాహన

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)** కృత్రిమ మేధ ప్రపంచ గతిని మార్చగలదని యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా.ఎ. దామోధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.దామోధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ,మెషీన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యమ్ఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు.

ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ ఎడ్ల దామోధర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ ,ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డా.ఎ. దామోధర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా. స్ఫూర్తి, అశ్విని, టి.పి.ఓ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సిందూర్' సైనికుడు సంపత్‌కు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

### సత్కరించిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, ఫెడరేషన్ బృందం

### ఆపరేషన్ సిందూర్ వీరులకు ప్రభుత్వమే బాధ్యతగా గౌరవించుకోవాలి : టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం జూన్ 04 (జనంసాక్షి)** ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న ఆర్మీ వీరుడు కొత్త సంపత్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సన్మానించారు. స్థానిక టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్మీ వీరుడు సంపత్ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ బృందం సంపత్ ను సన్మానించింది. ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సంపత్ లాంటి ఆర్మీ వీరులను సన్మానించికోవాల్సిన అవసరం అందరిపై ఉందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రభుత్వమే ఓ బాధ్యతగా ఆపరేషన్ సింధూర్ ఆర్మీ వీరులను గౌరవించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఓ బాధ్యతాయుతమైన జర్నలిస్టు సంఘంగా ఫెడరేషన్ తరపున సింధూర్ వీరుడు సంపత్ ను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమ యూనియన్ కు చెందిన జర్నలిస్టు సోదరుడు కొత్త యాకేష్ తమ్ముడైన సంపత్ ఆపరేషన్ సిందూర్ లో పాల్గొనటం... మా అందరికీ గర్వకారణమన్నారు. యుద్ధ వీరులను సన్మానించుకోవడం ఓ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కురాకుల గోపి,కొత్త యాకేష్, యెగినాటి మాధవరావు, కె. వెంకటరత్నం, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్, యాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా జజేసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తాం

## మీడియాతో ఆర్గనైజింగ్ కమిటీ



**మధిర, జూన్ 04 జనంసాక్షి:**
మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాలేజీలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను మధిర చరిత్రలో నిలిచి పోయేలా ఘనంగా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం సితార హొటల్లో జరిగిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ ఆదివారం ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 1970లో మధిర జూనియర్ కాలేజీ నిర్మాణం జరిగిందని ఈ కాలేజీలో 17 వేల నుండి 20వేల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించినట్లు వారు తెలిపారు. ఈ కళాశాలలో చదివిన చాలామంది విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగారని వారంతా నేడు ప్రజా ఉపయోగకర కార్యక్రమాల్లో ఉన్నారని, వారంతా డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులుగా అనేక రంగాల్లో ఉండి పలు సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాక కళాశాలలో కొన్ని వేలమంది విద్యార్థులకు విద్యను అందించిన గురువులను గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో పూర్వ విద్యార్థులతో పాటు వీరంతా పాల్గొన నున్నట్లు వారు తెలిపారు. దీనికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు కార్యాచరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ వేడుకలను ఐదు కమిటీల ఆర్గనైజింగ్ లో నిర్వహిస్తున్నట్లు ఆయా కమిటీలు వారి బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఫుడ్ కమిటీ, కల్చరల్ కమిటీ, సావనీర్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీ లతో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రానున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఎదురు కాకుండా పలు చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. కొన్ని వేల మంది విద్యార్థులు ఉల్లాసంగా గడపటానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. వర్షం పడినా ఇబ్బంది లేకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కారు పార్కింగ్ కు ప్రత్యేక స్థలం కేటాయించినట్లు తెలిపారు. వివిధ బ్యాచులవారు ప్రత్యేకంగా ఉండడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ ముఖ్య సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర రావు, అద్దంకి విప్లవ కుమార్, మల్లాది వాసు, మిరియాల రమణ గుప్తా, బోయపాటి వెంకటేశ్వరరావు, బెజవాడ రవిబాబు, ఎం ఏ రహీం, మక్కెన నాగేశ్వరరావు మువ్వా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ పై కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు

కల్లూరుజూన్ 04(జనం సాక్షి)
మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీలో రేషన్ షాప్ నెంబర్ 30 నందు రేషన్ బియ్యాన్ని అక్రమ పద్ధతిలో కొనుగోలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తాహశీల్దార్ సత్యనారాయణ, స్థానిక యస్ ఐ హరిత, టాస్క్ ఫోర్స్ ఏఎస్ఐ జి కృష్ణ, పోలీసు సిబ్బంది బుధవారం రేషన్ షాపును తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ అనంతరం అధికారులు మీడియాతో మాట్లాడుతూ రేషన్ షాప్ స్టాక్ లో 70 కేజీలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. జూన్ మూడవ తేదీ రాత్రి సుమారు 7 గంటల సమయంలో రేషన్ షాపులో అదనపు రేషన్ బియ్యం నిల్వ ఉంచారని సమాచారం అందడంతో స్థానిక యస్ ఐ డి హరిత యర్ర బోయినపల్లి గ్రామానికి చేరుకుని సంబంధిత రేషన్ దుకాణాన్ని సీజ్ చేయడం జరిగింది. జూన్ 4వ తేదీ బుధవారం సివిల్ సప్లై అధికారులు, ప్రజల సమక్షంలో దుకాణంలోని బియ్యాన్ని స్థానిక కూలీల ద్వారా బయటకు తరలించి రికార్డు పరమైన నిల్వలను, ప్రస్తుతం ఉన్న స్టాక్ ను పరిశీలించగా 70 కేజీలు తక్కువగా ఉన్నట్లు తేలిందని తెలిపారు. నిల్వలో తక్కువ ఉన్నందుకు గాను కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం



**కల్లూరు జూన్ 04 (జనం సాక్షి)**
విద్యుత్ సరఫరా లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు గాను గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు చేపట్టనున్న విద్యుత్ మరమ్మత్తుల కారణంగావిద్యుత్ సరఫరాయాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని కప్పల బంధం ,పేరవంచ పిడర్ పరిధిలోని ముగ్గు వెంకటాపురం పేరువంచ గ్రామాలలో విద్యుత్ సరఫరాలో కలిగే అంతరాలను నివారించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది చేత మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ వెంకట్ కోరారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**చౌటుప్పల్, జూన్ 4 (జనం సాక్షి ):**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొనడంతో రోడ్డుకు ఎడమవైపు దూసుకు వెళ్లాయి. అదే సమయంలో వెనుక నుండి వేగంగా వస్తున్న లారీ ఆ కార్లలో ఒకదానిని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న శ్రావణి (29) అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహాన్ని జెసిబి సహాయంతో కారు నుంచి బయటకు తీశారు. కాగా ప్రమాదం విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై చోటుచేసుకోవడంతో దాదాపు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# దారా బాలరాజు సేవలు మరువలేనివి

## సంతాప సభలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క




**మధిర, జూన్ 4 జనంసాక్షి:**
మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు గారి సంతాప సభలో పాల్గొన్న డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముందుగా దారా బాలరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ దారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయామని తెలిపారు. దారా బాలరాజు చేసిన సేవలు మరువలేనివి అని ఎదైనా సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసేవాడిని అలాంటి నాయకుడు మన మధ్యన లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే

# భూభారతి చట్టం



**కల్లూరు, జూన్ 04(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు తీసుకొచ్చారని ఏఎంసీ చైర్మన్ నీరజ నీరజాదేవి, తాసిల్దార్ పులి సాంబశివుడు పేర్కొన్నారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సు రెండవ రోజు బుధవారం కల్లూరు రైతు వేదికలో తాసిల్దార్ పులి సాంబశివుడు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సు లో ఏ ఏం సి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి , తాసిల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ భూభారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించారు. వారసత్వం, ముటేషన్, మిస్సింగ్ సర్వే నంబర్లు, భూమి హెచ్చుతగ్గుల సవరణ సాదా బైనామా, తదితర సమస్యలకు సంబంధించి 226 మంది రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుల అనంతరం ఆన్ లైన్ లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ఆయా గ్రామాల పరిధిలో భూ సమస్యల పరిష్కారం కోసం జరిగే భూభారతిరెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టనున్నట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉమామహేశ్వరరావు, రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లు ఉబ్బన నాగేశ్వరరావు, బి సునీత, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మయ్య కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రెవెన్యూ సిబ్బంది వెంకట నారాయణ, రమేష్, సాగర్, పలువురు రైతులు పాల్గొన్నారు.